హైదరాబాద్ ముఖ్యమంత్రితో గోష్ఠి

శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి

ఎప్పటికైనా విశాలాంధ్ర రాష్ట్రానికి కేంద్రనగరం కాగలదనే అభిప్రాయం చేతనే అజంతా-ఎల్లోరాల సైజ్లానికి విశాఖపట్నాన్ని బయలు దేరుతూ మొట్టమొదట హైదరాబాదులో రెండు రోజులు ఉండాలని కర్నూలు ఉస్మానియా కళాశాల విద్యార్థులు తీర్మానించారు. విశ్వవిద్యాలయాల పరిధిలోనే దిగాము. ఆ భవనాలు చూస్తే భవిష్యత్తులో ఆంధ్రుల ఎంతటి సమర్థతనుండబోతుందో తనిపిస్తుంది. ఇల్లాంటివాటిలో విద్యార్థులు పట్టణమంతా చూచి, చరిత్ర ప్రాధాన్యంగల స్థలాన్ని పరామర్శించి, ప్రభుత్వధోరణులనాలవైపు మళ్లాడ మద్రాసులోని ప్రభుత్వ భవనాలన్నీ పాశ్చాత్య జాగరూకతకు ప్రతిబింబాలు. హైదరాబాదులో అలాకాదు. మనవళపు జాగరూకతకు మూలకందాలు "లేక్ వ్యూ గెస్టు హౌసు" కనిపించింది చూచాం, అల్లాంటి ప్రత్యేక శాలలన్నీ మైసంరక్షణకు మద్రాసులో దీపంపెట్టి వెదకినా దొరకదు. దాని తర్వాత "సా మంజిల్" అది ప్రధాన కార్యాలయము. దాని ప్రక్కనే శ్రీ రామకృష్ణారావుగారి నివసించే నివాసము. చూడ ముచ్చటగా నున్నది.

విశాల ప్రాంగణము మొగలాయి దర్జా పుట్టి పడుతోంది. బంగళాముందు చెట్లు, పూలతీగల పరుసలు పెంచటం అంటే హైదరాబాదీయులకు ప్రత్యేక శ్రద్ధ. మద్రాసువారికి తెలిసిన! హైదరాబాదువస్తువులు దర్జాకోసం తీసిస్తారు. మద్రాసువారు డబ్బుకొరకే తీసిస్తారు.

పాత విశ్రాంతిసమయంలోనుండి శ్రీ రామకృష్ణారావుగారు మధ్య పెద్ద హాల్లోకొచ్చి మమ్మల్ని పిలుచుకొన్నారు. ఆయనకి మమ్మల్ని చూడగానే చాలా సంతోషమైంది. మా విద్యార్థులకు చాలా ఆశ్చర్యం. ఎందుకంటే ఇంతటి పొట్టిమనిషి ఎంతగొప్ప బాణా అని.

మేమెందుకు వచ్చామో విన్నవించిన తరువాత, మా సమావేశంలో ఒక లైన్ శ్రీ జాగరాజాక్ "ఇప్పుడు విశ్వవిద్యాలయాలు అనుసరిస్తున్న పరీక్షల విధానం మీ కిష్టమేనా, ఇంకేమైనా ఆలోచించారా, మీ అభిప్రాయమేమి?" అని ప్రశ్నించాడు గుక్కతిప్పకుండా జవాబిస్తూ "ఈ పరీక్షలు నిష్ప్రయోజనమనే వాళ్ళల్లో నేనూ ఒకణ్ణి. అయితే ఈ సమస్యను ఎక్కడికక్కడికే ఆలోచించేందుకు వీల్లేదు. దేశం మొత్తంమీద ఒక విధానాన్ని ఏర్పాటుచేయాలి. విద్యార్థుల తెలివి తేటల్ని, యోగ్యతను గుర్తించేందుకు ఈ పరీక్షలుఏమాత్రంసరిపోవు. ఇందుకు నా అభిప్రాయమేమంటే సమాచర్యం కలబోధకుడే విద్యార్థి శక్తిసామర్థ్యాలు గమనించగలడు. స్థానిక పరిషత్తులు గల విశ్వవిద్యాలయాలు కావాలి. ఇది చాల పెద్ద సమస్య త్వరలో తెలియదు కా"దన్నాడు. మరొకరి ప్రశ్నకు సమాధానంగా "డిగ్రీలు విద్యార్థులకు ఊరికే ఇవ్వరాదు. ఈ కాలంలో చదువుకొన్నవాళ్ళందరూ పట్టణాలకు పైపు మాత్రమే చూస్తున్నారు. ఇందులో మార్పు లేదాలంటే పరీక్షలో ఉత్తీర్ణుడయి, ఒక సంవత్సరం గ్రామసీమలో నివసించి, అంటే పాంపీకాభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనకుంటే డిగ్రీ ఇవ్వకుండా చేయాలి" అన్నాడు.

విశాలాంధ్రరాష్ట్రం విషయమై మీ అభిప్రాయ మేమని అడిగాను "ఈరోజు కాకుంటే పరిస్థితులు చక్కబడితే అయిదేండ్లకే విశాలాంధ్రం రాష్ట్రం ఇప్పుడు వచ్చిన చిక్కు సమస్య ఏమంటే ఆంధ్రదేశంలో నాయకత్వం విభజితమైంది. ఏకముఖమైన నాయకత్వం వస్తే ఆంధ్రరాష్ట్రం రావటానికి ఆలస్యమే లేదు. అందుకే పండిత నెహ్రూ అడ్డుచెప్పకున్నాడు రాయలసీమ నాయకులనుండి ఆంధ్రరాష్ట్రాన్ని వ్యతిరేకిస్తూ తనకుపంపిన రెండు లేఖల్లోగానూ నెహ్రూ నాకు మాటిచ్చాడు ఇలా వుంటే ఆన్నీ అవరోధాలే"

నేను: ఆ లేఖల్లోగాను లిస్తూంటే రాయలసీమ నాయకులకు ప్రజల్లో ఏమీ పలుకుబడి లేదని మీకు తెలుసునా?

రా. కృ: అది నే నెరుగుదును. ఢిల్లీలో వుండే వారికిది ఏమీ అర్థంకాదు. కాదిక్కడ చేయగలరు!

నేను: అల్లాంటప్పుడు ప్రజాభిప్రాయాన్ని స్వీకరిస్తే ఆంధ్రరాష్ట్రానికి అనుకూలంగానే వుండగలదని మీరు భావిస్తున్నారా?

రా. కృ: ప్రజాభిప్రాయం ఇటే మొగ్గుతుందని నాకు తెలుసు. ఎందుకంటే వెంగళరావు, ఆంధ్రులు ఉద్రేకపరులు, దూరదృష్టి లేకుండువారే కాక మాతో ప్రియులు! కాంగ్రెసువాదులు తమలోతేడా విభేదాల్ని తొలగించుకొని ఒక్కటైతే ఈ సమస్యకు పరిష్కారం కలిగించగలరు. ఇప్పుడు వారిలో ఒకరికొకరు పడకపోవటం వల్ల ఇదంతా జరిగింది